బీసీ సంఘం ఉపాధ్యక్షుడిగా సూర్యప్రకాశ్

జగిత్యాల రూరల్, జూలై 7: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌కు చెందిన మారిశెట్టి సూర్యప్రకాశ్‌ను జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితు లయ్యారు. ఆదివారం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. సంఘం నాయకులు అలిశెట్టి ఈశ్వరయ్య, తిరుపురం రాంచందర్, బండపెల్లి మల్లిశ్వరీ తదితరులు సూర్యప్రకాశ్‌ను అభినందించారు.

మాజీ ఎంపీటీసీ అర్జున్‌కు సన్మానం

సన్మానిస్తున్న గ్రామస్తులు

మేడిపల్లి, జూలై 7 : భీమారం, కమ్మరిపేట ఎంపీటీసీగా ఐదేండ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న పల్లి అర్జున్‌ను ఆదివారం గ్రామస్తులు శాలువలతో సన్మానించారు. ఆయన రాజకీయంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు చెక్కపెల్లి రఘు, ఉత్కం శంకర్‌గౌడ్, చెక్కపెల్లి సంజీవ్, ఎండీ రాజబోస్, బక్కూరి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య కేసులో ముగ్గురి అరెస్ట్

కథలాపూర్, జూలై 7: రాయికల్ పట్టణానికి చెందిన షేక్ ఫీర్దోస్ ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో కథలాపూర్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ ఆదివారం తెలిపారు. షేక్ ఫీర్దోస్‌ను ఆయన భార్య షేక్ ఫిర్దాజ్, మామ అమీర్ బంధువు షేక్ పర్వాన్‌లు వేధింపులకు గురిచేశారన్నారు. దీంతో మనస్తాపానికి గురైన ఫీర్దోస్ ఆత్మహత్య చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ పేర్కొన్నారు.

నర్సన్న సన్నిధిలో జనగామ జడ్జి పూజలు

ధర్మపురి,జూలై 7: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో ఆదివారం జనగామ జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జి రవీందర్ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కుటుంబసమేతంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ సిబ్బంది మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన, అనుబంధ ఆలయా ల్లో పండితులు మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రం, ప్రసాద వితరణ చేసి ఘనంగా సన్మానించారు.

గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు

మల్లాపూర్,జూలై7: మండలంలోని మొగిలిపేటలో ఆదివారం గ్రామ దేవతలైన మైసమ్మ, బంగారు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు హాజరై ప్రత్యేక పూజలు

విమర్శలు అర్థరహితం

కమాన్‌పూర్, జూలై 7: కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై విమర్శలు చేయడం అర్థరహితమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేం ద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట మధుపై చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు. నాడు మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు ఉ న్నప్పు డు, ఇదే కాంగ్రెస్ నాయకుడు తనకు శ్రీధర్‌బాబు నుంచి ప్రాణహాని ఉందంటూ ఆ పార్టీ నుంచి బయటకు వచ్చాడని గుర్తు చేశారు. అప్పుడు మ ధు గొప్పవాడని ఊరూరా ప్రచారం చేసిన విషయం గుర్తుంచుకోవాలని సూ చించారు. ఇప్పుడు శ్రీధర్ బాబుకు పదవి రావడంతో మళ్లీ కాంగ్రెస్‌లో చేరి పుట్ట మధుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన చందంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌వై మండ లా ధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్, ఏ ఎంసీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీమల్లు, మండల మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి ఉన్నారు.

కొమురయ్య సినిమా నిర్మాణం చరిత్రాత్మకం

- జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- పట్టణంలో నిర్మాణ కమిటీ మీటింగ్

మాట్లాడుతున్న జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, జూలై 7: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణం చరిత్రాత్మకమని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. ఆదివారం జగిత్యాలలోని రాజేశంగౌడ్ ఆఫీసులో సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొమురయ్య జీవిత విశేషాలను నేటి తరానికి అందించడం అభినందనీయమన్నారు. సినిమా జిల్లా చైర్మన్ మానాల కిషన్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణం ఒక సంచలనమన్నారు. అన్ని కుల సంఘాల సహకారంతో సినిమాను తీస్తున్నామన్నారు. ప్రతి జిల్లా నుంచి 30 మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. అనంతరం సినిమాకు నటీ నటులు, సింగర్, డాన్సర్స్‌ను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయు లు మహేశ్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ జ ర్నలి స్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హైదర్ అలీ నవాబ్, చేనీ నగేశ్, రాజు గౌడ్, తవుటు రామచంద్రం, గంగపుత్ర సంఘం నేతలు శ్రీనివాస్, మహామేరు సంఘం నేతలు రమేశ్, మహేంద్ర సంఘం నేత లచ్చన్న, పద్మశాలీ సంఘం నేత క్యాదాసు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 7: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా కోర్టు రిటైర్డ్ జడ్జి, స్టేట్ ల్యాండ్ అక్విజేషన్ ట్రిబ్యునల్ చైర్మన్ అజిత్ సింహారావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వెల్లుల్ల శివారులోని ఓ గార్డెన్స్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాంకేతికత ఆధారంగా కేంద్రం భారతీయ న్యాయ సన్నిహిత, నాగరిక్ సురక్షా సన్నిహిత, సాక్ష్య అధినియం చట్టాలు రూపొందించిందన్నారు. అలాగే పోలీసుల విచారణను సులభతరం చేసేలా ఆడియో, వీడియో, మొబైల్ సాంతికేతకను వాడేందుకు ఈ చట్టాల్లో వెసులుబాటు కల్పించిందని చెప్పారు. దోషులు ఇక శిక్ష నుంచి తప్పించుకొనే అవకాశంలేదన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య భారీగా తగ్గాము ఖం పడుతుందని వివరించా రు. అం తకుముందు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు న్యాయవాది మర్రి దుశ్యంత్ రెడ్డి వితరణ చేసిన క్రిమినిల్ మాన్యువల్ బుక్స్‌ను న్యా య వాదులకు పంపిణీ చేశారు. సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ, మెట్‌పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర్‌రావు, మెట్‌పల్లి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లిం బాద్రి, తన్నీరు శ్రీనివాస్‌రావు, ప్రధాన కా ర్యదర్శులు సుతారి శ్రీనివాస్, తునికి వేణుగోపాల్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాస్ ఉన్నారు.



హాజరైన న్యాయవాదులు

మాట్లాడుతున్న అజిత్ సింహారావు

స్పౌస్ అక్రమ బదిలీలపై చర్యలు చేపట్టాలి

డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న తపస్ నేతలు

జగిత్యాల, జూలై 7: ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదిలీల్లో కొందరు స్పౌజ్ కేటగిరీ కింద అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని తపస్ నాయకులు ఆరోపించారు. బాధ్యులపై చర్యలు చేపట్టాలని డీఈవో జగన్మోహన్‌రెడ్డికి ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం స్పౌస్ కేటగిరి కింద బదిలీ కోసం భార్య కాని భర్త గాని పని చేసే చోటు నుంచి మొదలుపెట్టి పాఠశాలలకు ఆప్షన్స్ ఇవ్వాలన్నారు. కానీ కొంద రు ఆన్‌లైన్‌లో ఇష్టారాజ్యంగా ఆప్షన్లు పెట్టుకొని బదిలీలు చేయించుకున్నారన్నారు. బుగ్గారం మండలంలో పనిచేస్తున్న ఒక మ హిళా ఎస్జీటీ, తన భర్త అదే మండలంలో పనిచేస్తున్న ప్పటికీ జిల్లా కేంద్రానికి సమీపంలోని పాఠశాలలను ఎంచుకున్నదన్నారు. ఇదే తరహాలో పలువురు బదిలీలు పొందారని ఆరోపించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బో యిన పెల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ పాల్గొన్నారు.

డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న పుప్పాల శ్రీకాంత్

జగిత్యాల, జూలై 7: ఈ నెల 10న నిర్వహించనున్న కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం జగిత్యాలలోని సీఐటీయూ ఆఫీసులో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మోడీ సర్కారు కార్మికులకు ఇబ్బందికరమైన నాలుగు లేబర్‌కోడ్లను అమలు చేసేందుకు సిద్ధమవుతున్నదని ఆరోపించారు. బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా డిమాండ్స్ డే నిర్వహిస్తున్నామన్నా రు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికి ఇవ్వాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి పులి మలేశ్, నాయకులు రాజేందర్, రాజన్న, పోచయ్య, అశోక్, నచ్చయ్య, గంగయ్య పాల్గొన్నారు.

ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం

జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న భక్తులు

మారుతీనగర్, జులై 7 : మెట్‌పల్లిలో పెద్దాపూర్ క్యాంపు ఇస్కాన్ మందిర నిర్వాహకులు నరహరిదాస్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ జగన్నాథ రథయాత్ర కీర్తి ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమై పాత బస్టాండ్ మీదుగా భక్తుల హరే కృష్ణా సం కీర్తనలు, భజనల మధ్య వెంకట్‌రెడ్డి గార్డెన్ వరకు కొనసాగింది. భక్తులు ఉత్సాహంగా రథాన్ని లాగారు. అనంతరం ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

సారంగాపూర్, జూలై7: సారంగాపూర్ మండలంలోని రేచపల్లి జగన్నాథ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఆలయంలో యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హో మం, సంతానార్థులకు వైనతేయ ఇష్టి, ధ్వజారోహణం, బలిహరణం, దేవతా ఆహ్వానం తదితర పూజలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

జడ్పీ తొలి చైర్‌పర్సన్ వసంతకు సన్మానం

దావ వసంతను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

జగిత్యాల, జూలై 7: జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతను మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు ఆదివారం జడ్పీ ఆఫీసు ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ భవిష్యత్‌లో మున్నూరుకాపుల అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, హరి అశోక్‌కుమార్, లైశెట్టి వెంక న్న, న్యాయవాది రాచకొండ శ్రీరాములు, చెట్పెల్లి సత్తన్న, బండారి విజయ్, తీగల వెం కన్న, చీటి లక్ష్మీ నారాయణ, సమిండ్ల శ్రీనివాస్, తోట మల్లికార్జున్, కొలగాని లచ్చన్న, దండే వెంకన్న, నీలి ప్రతాప్, చిట్ల మనోహర్, తీగల శ్రీనివాస్, తీగల సూర్య ప్రసాద్, కొలగాని అంజన్న, ఖిలాగడ్డ గంగన్న, తోట కిరణ్, కోల శ్రీనివాస్, కొలగాని అంజన్న, స మిండ్ల రాజేశ్, జంగిలి చంద్రమౌళి, తంగేళ్ల రమేశ్, తంగేళ్ల సత్యనారాయణ, దాడి కిషన్, అత్తినేని శ్రీనివాస్, పుప్పాల నగేశ్, పోలు రాజేందర్, షేర్ల మోహన్, ఆరే మల్లేశం పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో నెమలి కళేబరం గుర్తింపు

మారుతీనగర్, జులై 7: మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ భవన్ ఆవరణలో ఆదివారం నెమలి కళేబరాన్ని గుర్తించారు. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనాస్థలానికి చేరుకొని కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మూడు నెలల వేతనాలు ఇప్పించండి



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

జగిత్యాల, జూలై 7 : మోడల్ స్కూల్స్ ఔట్ స్సోర్సింగ్ సిబ్బందికి మూడు నెలలుగా నిలిచిపోయిన వేతనాలను ఇప్పించాలని ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో ఆయనను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. ఆదర్శ పాఠశాలలో 11 నెలల నుంచి ఔట్‌సోర్సింగ్‌పై అటెండర్లు, వాచ్‌మెన్లుగా ఉద్యోగాలు చేస్తున్నామని తెలిపారు. అయితే మూడు నెలల నుంచి వేతనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తమను వారధి పరిధిలోకి తేవడంతో వేతనంలో దాదాపు రూ. 5000 వరకు కోత పెడుతున్నారన్నారు. అలాగే పనిభారం అధికంగా ఉన్నదని వాపోయారు. కాగా, ఎమ్మెల్సీ సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సంఘం నాయకులు భాస్కర్ నాయక్, లాల్ నాయక్, రాగుల మల్లేశం ఉన్నారు.

ధ్రువపత్రాల్లేని 25 వాహనాల సీజ్

- జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్
- బాధ్యులపై కేసుల నమోదు

పట్టుబడ్డ వాహనాలతో సీఐ వేణుగోపాల్

జగిత్యాల, జూలై 7: సరైన డాక్యుమెంట్లు లేని 25 వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై కేసులు నమోదు చేశామని జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఎస్సీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని పలువురు వాహనదారులకు జరిమానాలు విధించారు.

ఘనంగా గోరింటాకు వేడుకలు

కోరుట్ల: గోరింటాకు వేడుకల్లో మహిళలు

జగిత్యాల, జూలై 7: జగిత్యాలలోని ఓల్డ్ హైస్కూల్‌లో పీఆర్టీయూ టీఎస్ జగిత్యాల జిల్లా మహిళా శాఖ ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. జగిత్యాల జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ ధరావత్ చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొని గోరింటాకు విశిష్టతను వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమున ఏటా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో జగిత్యాల ఎంఈవో గాయత్రి, రాష్ట్ర కార్యదర్శి జయప్రద, గెజిటెడ్ హెడ్మాస్టర్ వసంత, జిల్లా కార్యవర్గ సభ్యులు వసంత, ప్రశాంతి, విద్యా, రచన నాగరాణి, పుష్పలత, రజిని, లక్ష్మి, సరోజన, మంజుల, వాణి, అనిత, శ్రీలత, సంధ్య, కవిత, వనిత, విజయలక్ష్మి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, జూలై 7: పట్టణంలోని దుర్గా దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు గోరింటాకుతో చేతులను అందంగా అలంకరించుకున్నారు. అనంతరం ఆమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వాసవీమాతా ఆలయంలో..

సారంగాపూర్, జూలై 7: మండలంలోని పెంబట్లలో 102 ఆర్యవైశ్య గోత్ర స్తంభాలతో నిర్మిస్తున్న వాసవీ కన్యాకాపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం అమ్మవారికి గాజుల అలంకరణ, గోరింటాకు వేడుక లు నిర్వహించారు. పెద్దసంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొని పూజలు చేశారు. ఇందులో ఆల య నిర్వాహకులు మరియాల రాజ న్న, యాశాల మల్లికార్జున్, గంప శ్రీనివా స్, పాత రమేశ్, బొడ్ల కైలాఆసం, వావిలాల శేఖర్, గుండ సురేశ్, సంతోష్, రాజేంద ర్, గోవర్ధన్, గణేశ్, నారాయణ ఉన్నారు.

సారంగాపూర్ వాసవీమాత ఆలయంలో..

వెంకటేశ్వర్లుకు జ్యోతిష్యరత్న అవార్డు ప్రదానం

అవార్డు అందుకుంటున్న వెంకటేశ్వర్లు

కథలాపూర్, జూలై 7: మండలంలోని భూషణరావుపేటకు చెందిన ప్రముఖ జ్యోతిష్యులు అల్లె వెంకటేశ్వర్లు ఆదివారం హైదరాబాద్‌లో విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో వైదిక జ్యోతిష సమ్మేళనం నిర్వహించారు. ఇందులో వెంకటేశ్వర్లుకు వేములవాడ రాజన్న ఆలయ ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్‌కుమార్ శర్మ అవార్డు అం దించి సత్కరించారు. ఆయనకు అవార్డు రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.

బోనం ఎత్తుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

పెద్దమ్మ బోనాల్లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల, జూలై 7: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డు పెద్దమ్మ తల్లి ఆలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఆదివారం బోనాలు తీశారు. ఈసందర్భంగా నెత్తిన బొనమెత్తుకున్న మహిళలు, పోతురాజుల విన్యాసాలు, డప్పుచప్పుల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవైద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కాంగ్రెస్ నేత నర్సింగరావు వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నెత్తిన బోనంతో ఆలయానికి వెళ్లారు.

మెట్‌పల్లిలో బోనాల ఊరేగింపు

బంగారు పెద్దమ్మ తల్లికి బోనాలు

మారుతీనగర్, జులై 7: మెట్‌పల్లి పట్టణ శివారులోని బంగారు పెద్దమ్మతల్లికి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తి శ్రద్ధలతో నైవేద్యాన్ని వండి డప్పు చప్పుళ్ల మధ్య చావిడి వద్ద గల భూదేవి ఆలయం నుంచి ఊరేగింపుగా పోతురాజుల విన్యాసాల మధ్య ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో ముదిరాజ్ వర్గం వాడకట్టు సంఘ అధ్యక్షుడు జక్కం బాబు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

కోరుట్ల, జూలై 7: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ప్రభుత్వ కాలేజీలో చదివిన 1973- 75 ఇంటర్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహంగా సాగింది. 50 ఏళ్ల నాటి స్మృతులను నెమరేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. మరణించిన మిత్రులకు నివాళులర్పించారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, బర్ల సాయన్న, ఉయ్యాల నరసయ్య, శ్యాముల్ నాయక్, పుప్పాల ప్రభాకర్, వన తడుపుల మురళి, విశ్వనాథం, అశోక్, మేడి కిషన్, కృష్ణమూర్తి, రమేశ్, తదితరులు ఉన్నారు.

ఐఎంఏ స్టేట్ జోనల్ కమిటీ సమావేశం

ఐఎంఏ సమావేశంలో ఎమ్మెల్యేలు, జోనల్ కమిటీ బాధ్యులు

కోరుట్ల, జూలై 7: పట్టణంలోని ముక్కాస్ ముక్కాస్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోనల్ – 2 సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల, జగిత్యాల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, డాక్టర్ సంజయ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యేలను ఐఎంఏ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు కాళీప్రసాద్, బీన్ రావు, అనూప్‌రావు, గంగా ప్రసాద్, రేగొండ రాజేశ్, పసుసూరి మనోజ్‌కుమార్, రమేశ్, జగదీశ్వర్, ఇంద్రనీల్, అన్వేశ్, వొడ్నాల నరేశ్, రాజేందర్, వేణుగోపాల్, స్వీతి అనూప్‌రావు, విజయశ్రీ, అనురాధ, గీత పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాల జాతర

కోరుట్ల రూరల్: యూసుఫ్‌నగర్‌లో బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు

కథలాపూర్, జూలై 7: మండలంలోని చింతకుంట గ్రామశివారులోని రామరాట పోచమ్మ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, కులసంఘాల ప్రతినిధులు బోనాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా గ్రామ శివారులోని రామరాట పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొ క్కులు చెల్లించుకున్నారు. అనంతరం సా మూహిక వన భోజనాలు చేశారు. ఊరేగింపులో ద్యావతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

కోరుట్ల రూరల్, జులై 7: మండలంలోని యూసుఫ్‌నగర్‌లో ఆదివారం పోచమ్మ బోనాలు తీశారు. మహిళలు భక్తి శ్రద్ధల మధ్య నెత్తిన బోనాలతో ఆలయానికి వెళ్లారు. నై వేద్యం సమర్పించి మొ క్కులు చెల్లించుకున్నారు. గుగ్లిల్ల సురేశ్‌గౌడ్, ముక్కెర లింబాద్రి, వెల్లుల్ల శ్రీనివాస్, రాజేశ్, రాజేందర్, సత్యనారాయణ ఉన్నారు.